
# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
6-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:19

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## బాసర ఆలయానికి కొత్త కళ

రూ.225 కోట్లతో ఆలయం పునర్నిర్మాణం

9 అంతస్థుల రాజగోపురం, 7 అంతస్థులతో

మూడు దిక్కులా గోపురాల నిర్మాణాలు

మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం

నేడు భూమిపూజ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

గోదావని నదీ తీరాన జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువై ఉన్న బాసర పుణ్యక్షేత్రం కొత్త కళను సంతరించుకోనుంది.



2లో

## బిజెపికి ఈటెల గుడ్ బై?!



పార్టీ మార్పు పై ఊహాగానాలు

కరీంనగర్ లో పెద్ద ఎత్తున పోస్టర్లు

ఫుల్ క్లారిటీ ఇచ్చిన రాజేందర్

ఈటెల రాజేందర్ పార్టీ మారుతారా? బిజెపికి గుడ్ బై చెబుతారా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో దీనిపై చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఈటెల రాజేందర్ సైతం ఆదివారం ఈ ప్రచారంపై స్పందించారు. పార్టీ మార్పు పైపుల్ క్లారిటీ ఇచ్చారు.

2లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

ఈటెల రాజేందర్... ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ పేరు తెలియని వారు ఉండరు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసిన నాటి నుంచి అనుసరించిన నాయకుడు. హుజురాబాద్ కు సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించారు. టిఆర్ఎస్ లో సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన మంత్రిగా కూడా వ్యవహరించారు. అయితే అనుకోని రీతిలో గులాబీ పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చింది. బిజెపిలో చేరాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన రాజేందర్.. సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం ఎంపీగా గెలిచారు. కేంద్ర మంత్రి పదవి ఆశించారు. కానీ దక్కలేదు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఆశించారు. అది కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయన అసంతృప్తితో ఉన్నారని ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఈటెల రాజేందర్ ఆదివారం స్పందించారు.



2లో

## గులాబీ పార్టీకి స్వల్ప ఊరట!

ఆ రెండు మున్సిపాలిటీలు బిఆర్ఎస్ ఖాతాలో..

కష్ట సమయంలో ఉపశమనం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**
తెలంగాణలో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది భారత రాష్ట్ర సమితి. ఒకప్పటి తెలంగాణ ఉద్యమ పార్టీగా.. బంగారు తెలంగాణ పార్టీగా.. ఇలా రకరకాలుగా రూపాంతరం చెందిన ఆ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. కొన్నిచోట్ల డిపాజిట్ కూడా కోల్పోయింది. ఇక ఆ పార్టీకి భవిష్యత్తు లేదు అని భావించిన చాలామంది ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కీలక నేతలు సైతం రాజీనామా ప్రకటించి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అయితే అసెంబ్లీ నుంచి మొన్నటి పంచాయితీ ఎన్నికల వరకు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న ఆ పార్టీకి తాజాగా రెండు మున్సిపల్ చైర్మన్ పీఠాలు దక్కడం ఉపశమనం కలిగించే విషయం.







## జూరాలపై బ్రిడ్జి కమ్ బరాజ్

స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం

నీటిపారుదల శాఖపై సమీక్షలో కీలక నిర్ణయం

3లో

## 'స్టార్టప్ స్టేట్' తెలంగాణ

బీఆర్ఎస్ హయాంలోనే దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ చిరునామాగా మారింది

ఏఐ, లైఫ్ సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ సమ్మేళనంతోనే వృద్ధి

కొలంబియా బిజినెస్ స్కూల్ 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో కేటీఆర్



## ఆధ్యాత్మిక రాజకీయం!

హిందుత్వవాదంతో ముందుకు సాగుతున్న రేవంత్

గత కాంగ్రెస్ ముఖ్యమంత్రుల వైఖరికి భిన్నం

బిజెపి మాస్టర్ ప్లాన్‌కు చెక్



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. సరికొత్తగా ఇప్పుడు ఆధ్యాత్మిక అస్త్రాన్ని సంధిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు లౌకికవాదం పేరుతో ఆలయ వ్యవహారాలకు దూరంగా ఉండేవారు. కానీ ఈ సంప్రదాయానికి చెక్ చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.

భారతీయ జనతా పార్టీ హిందుత్వవాదంతో తెలంగాణలో చొచ్చుకెళ్లాలని చూస్తోంది. దీనిని గుర్తించిన రేవంత్ తనదైన శైలిలో హిందుత్వ నినాదాన్ని అందిపుచ్చుకున్నారు.

2లో



తెలంగాణ మంత్రి అజారుద్దీన్ పరిస్థితి ఏంటి? ఆయన కొనసాగింపు ఉంటుందా? లేకుంటే ఆరు నెలల ముచ్చటగా మారుతుందా? ఆయన ఎమ్మెల్సీ అవుతారా? మంత్రిగా కొనసాగుతారా? తెలంగాణలో పొలిటికల్ సస్పెన్షన్ థ్రిల్లర్ కొనసాగుతూనే ఉంది. దీనిపై క్లారిటీ రావడం లేదు. దీంతో రకరకాల చర్చ నడుస్తూనే ఉంది.

## అజార్ క్లీన్ బౌల్డ్ తప్పదా?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

మైనారిటీల ట్రంప్ కార్డుగా.. తెలంగాణ క్యాబినెట్ లో మైనారిటీ కోటాలో చోటు దక్కించుకున్నారు మాజీ క్రికెటర్, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్. అయితే ఆయన రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక క్లాసిక్ థ్రిల్లర్ ను తలపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందేందుకు మహమ్మద్ అజారుద్దీన్ ను తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణం చేశారు. కానీ అజారుద్దీన్ చట్టసభల్లో సభ్యుడు కాదు. మంత్రిగా ప్రమాణం చేసిన వారు ఖచ్చితంగా ఆరు నెలల్లోగా చట్టసభలకు ఎన్నిక కావాలి. ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ పదవి చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఆ 6 నెలల గడువు ఈనెల 30తో ముగుస్తుంది.



గవర్నర్ కరుణిస్తేనే మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్

లాబీయింగ్ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ఈ నెల 30 తో ముగియనున్న గడువు

## మరో 15 ఏళ్లు కూటమిదే!

తేల్చి చెప్పిన ఉండవల్లి అరుణ్ కుమార్

మూడు పార్టీలు కలిసి ఉంటే వైసీపీకి కష్టం

అవి విడిపోతేనే అవకాశం అంటూ వ్యాఖ్యలు



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: సమకాలీన రాజకీయ అంశాలపై ఎప్పటికప్పుడు విశ్లేషణలు చేస్తుంటారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్. తాజాగా ఆయన ఓ విశ్లేషణ చేశారు. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడారు. మరోసారి కూటమిదే అధికారం అని తేల్చేశారు.






# బిజెపికి ఈటెల గుడ్ బై?!

(మొదటి పేజీ తరువాయి)

ఖండించిన రాజేందర్.. తాను బిజెపికి గుడ్ బై చెబుతానని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు ఈటెల రాజేందర్. కెసిఆర్ నన్ను మెడలు పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోంది. ఆరోజు మేము ఏం మాట్లాడినా బయటకు వెళ్లలేని పరిస్థితి. అటువంటి దుస్థితిలోనే నేను బిజెపిలో చేరాను. ఇప్పుడు బిజెపి నుంచి బయటకు వెళు తున్నారని ప్రచారం చేస్తున్నారు. కరీంనగర్లో పోస్టర్లు కూడా వేస్తున్నారు. వాటిని మా పార్టీ వారు కూడా షేర్ చేస్తున్నారు. నేను పార్టీ మారే వ్యక్తిని కాదు. బట్టలు మార్చినంత ఈజీగా పార్టీ మారడం సాధ్యం కాదనేది నేను చెప్పే మాట. ఈతల రాజేందర్ ను పోగొట్టుకొని కెసిఆర్ తప్పు చేశారని చర్చ జరుగుతోంది. మళ్లీ తిరిగి వస్తారని కూడా చర్చ నడుస్తోంది. అలాంటి పరిస్థితి రాదని నేను చెబుతున్న అంటూ స్పష్టం చేశారు ఈటెల. ఆరోజు నేను ఎంత బాధ పడ్డానో నాకు తెలుసు. ఆరోజు నన్ను ఇబ్బంది పెట్టడానికి కేసీఆర్ చేయని పని లేదు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. సందర్భం వస్తే ఈటెల రాజేందర్ అంటే ఏమిటో తెలుస్తుంది అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

**ఎన్నో రకాల అవకాశాలు..**

మరోవైపు తనకు ఎన్నో రకాల అవకాశాలు వచ్చిన విషయాన్ని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. బిజెపిలో ఇతర పార్టీల నుంచి పదవుల కోసం వస్తున్నారు అని పోస్టులు చేస్తున్నారు. అయితే నాడు రాజశేఖర్ రెడ్డి ఏ మంత్రి పదవి కావాలో టిక్ పెట్టుకో అని ఆఫర్ చేశారని గుర్తు చేశారు. తనకు రాజగోపాల్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు సహచరులని.. కెసిఆర్ ను ఓడించేందుకు ఒక ప్లాట్ఫామ్ మీదకు రావాలని అడిగితే వెళ్లలేదని చెప్పుకొచ్చారు ఈటల రాజేందర్. బిజెపిని వీడే ప్రసక్తి లేదని.. ఆ సందర్భం వస్తే తానే చెబుతానని తేల్చి చెప్పారు రాజేందర్.

# గులాబీ పార్టీకి స్వల్ప ఊరట!

రెండు నెలల కిందట ఎన్నికలు.. రెండు నెలల కిందట తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. కానీ మున్సిపల్ చైర్మన్ల ఎంపిక విషయంలో సాంకేతికపరమైన అంశాలతో వాయిదా పడుతూ వచ్చిన ఇబ్రహీంపట్నం, క్యాతన్ పల్లిలో గులాబీ పార్టీ నేతలే చైర్మన్లుగా ఎన్నిక కావడం ఆ పార్టీకి ఉపశమనం. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రిజర్వేషన్ రగడ చోటుచేసుకుని ఇక్కడ చైర్మన్ ల ఎన్నికలు ఆలస్యమయ్యాయి. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో బిఆర్ఎస్ తీవ్ర ఉత్కంఠ మధ్య విజయం దక్కించుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో సంఖ్యాబలం బిఆర్ఎస్ కు ఎక్కువ. అందుకే ఆ పార్టీ తరఫున సుదర్శన్ రెడ్డి చైర్మన్గా ఎన్నికయ్యారు. అయితే ఇక్కడ బిజెపి అభ్యర్థి ముత్యాల శ్యామల భాస్కర్ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం విశేషం. మంచిర్యాల జిల్లాలో కీలకమైన క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ని సైతం గులాబీ పార్టీ దక్కించుకుంది. ఆ పార్టీకి చెందిన సంధ్యారాణి చైర్మన్ గా.. సిపిఐ కి చెందిన సరిత వైస్ చైర్మన్ గా ఎంపిక కావడం విశేషం.

**పంచాయతీ ఎన్నికల్లో విఫలం..**

పంచాయితీ ఎన్నికల్లో గులాబీ పార్టీ అనుకున్న స్థాయిలో పట్టు సాధించలేకపోయింది. 60 శాతానికి పైగా పంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల విషయానికి వస్తే మాత్రం ఉనికి చాటుకోగలిగింది. ఓ 18 మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పాగా వేసింది. తాజాగా రెండు మున్సిపాలిటీలతో ఆ సంఖ్య 20 కు చేరుకుంది. అయితే ఒక్కటి మాత్రం నిజం. బిజెపితో గులాబీ పార్టీ జతకలిస్తే మంచి ఫలితాలు వస్తాయని స్పష్టం అవుతుంది. మరోవైపు సిపిఐ మనసు కూడా మారుతుంది. కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి గులాబీ పార్టీతో జత కలిసేందుకు సిపిఐ సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు అందిస్తోంది. అయితే తెలంగాణలో పొత్తుల లెక్కలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది.

# అజార్ క్లీన్ బౌల్డ్ తప్పదా?

కానీ ఇంతవరకు ఆయన ఎమ్మెల్సీ ఎంపికకు సంబంధించిన ప్రక్రియ కొలిక్కి రాలేదు. దీంతో అజారుద్దీన్ వికెట్ పడటం ఖాయమని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**ఆరు నెలల లోపు తప్పనిసరి..**

ఒక వ్యక్తి చట్టసభలో సభ్యుడు కాకుండా మంత్రిగా ప్రమాణం చేస్తే.. ఆర్టికల్ 164 (4) ప్రకారం తప్పకుండా ఆరు నెలల లోపు ఎన్నిక కావాలి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆలోచనకు వచ్చింది. గవర్నర్ ద్వారా శాసనమండలికి సిఫారసు చేసి ఎమ్మెల్సీగా ఎంపిక చేయాలని భావించింది. అయితే గతంలో ఉన్న గవర్నర్ కు పంపిన ఫైల్ ఆయన పక్కన పడేశారు. ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే ఇప్పుడు కొత్త గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల వద్ద సీఎం రేవంత్ రెడ్డి గట్టిగానే లాబీయింగ్ చేస్తున్నారు. అయితే ఈ ఫైల్ ఆమోదం పొందితే తప్ప అజారుద్దీన్ మంత్రిగా కొనసాగే అవకాశం లేదు.

**లింబిజెపి పై అనుమానం..**

తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. అందుకే యూపీ కి చెందిన బలమైన నేతగా ఉన్న శివప్రతాప్ శుక్లా ను తెలంగాణ గవర్నర్గా నియమించింది. అందుకే ఈ ఎమ్మెల్సీ నియామకాల ఫైల్ పై గవర్నర్ సంతకం చేస్తారా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తెలంగాణలో గవర్నర్ సిఫార్సుతో ఎమ్మెల్సీల నియామకం పై సుప్రీంకోర్టు కూడా కీలక సూచనలు చేసింది. గవర్నర్ దే తుది నిర్ణయం అని తేల్చి చెప్పింది. అయితే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అజారుద్దీన్ ను ఖరారు చేస్తూ ఏప్రిల్ 30 లోపు గవర్నర్ సంతకం చేయకపోతే మంత్రి పదవి ఓడిపోవడం ఖాయం. అందుకే ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సఖ్యతగా ఉంటూ పెండింగ్ ఫైళ్లను క్లియర్ చూస్తున్నట్లు సమాచారం. ఒకవేళ రేవంత్ చర్చలు ఫలప్రదం కాకుంటే మాత్రం అజారుద్దీన్ మంత్రి పదవి ఆరు నెలల ముచ్చటగా మిగిలిపోనుంది.

**రేవంత్ కు ప్రతిష్టాత్మకం**

జూబ్లీహిల్స్ బైపోల్లో ముస్లిం ఓట్ల గురించి అజారుద్దీన్ ను క్యాబినెట్ లోకి తీసుకున్నారు. అజార్ ను ఒక ట్రంప్ కార్డుల వాడుకున్నారు. ఆపై మైనారిటీ ప్రాతినిధ్యం కోసం ఆయనను క్యాబినెట్లోకి తీసుకున్నారు. ఇప్పుడు ఆయన పదవిని కాపాడడం రేవంత్ రెడ్డికి ఒక ప్రతిష్టాత్మకంగా మారింది. ఢిల్లీ స్థాయిలో బిజెపి పెద్దలను ఒప్పిస్తారా? లేకుంటే గవర్నర్ ను ప్రసన్నం చేసుకుంటారా? అనేది చూడాలి. అయితే కేవలం మూడు వారాలు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు బిజెపి అసలు సిసలు గేమ్ ఆడనుంది. ఈ పొలిటికల్ గేమ్ లో అజార్ తన మంత్రి పదవిని కాపాడుకుంటారో? లేకుంటే క్లీన్ బౌల్డ్ అవుతారో? ఈ నెల చివరిలో తేలిపోనుంది. అజార్ మంత్రి పదవి కాపాడుకో లేకపోతే మాత్రం సీఎం రేవంత్ వైఫల్యమే అవుతుంది.

# బాసర ఆలయానికి కొత్త కళ

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో ఆలయ పునర్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భూమిపూజ చేయనున్నారు. బాసర జ్ఞాన సరస్వతి ఆలయ ప్రాశస్త్యం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసిందే. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ఇది విరాజిల్లుతోంది. వసంత పంచమి నాడు ఈ ఆలయంలో అక్షరాభ్యాసం ఎంతో ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇలా అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షి ప్రతిష్ఠించిన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర కలిగిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణం జరగనుంది. దక్షిణ గంగానదిగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువుదీరిన సంగతి తెలిసిందే. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట. ఆ సమయంలో స్వయంగా వేద వ్యాస మహర్షి గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహా లక్ష్మి, మహా కాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్ఠించారనేది స్థల పురాణం.

**రూ.225 కోట్లు కేటాయించిన ప్రజాప్రభుత్వం**

జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా బాసరలో పెద్ద సంఖ్యలో పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ఈ బాసర జ్ఞాన సరస్వతి ఆలయానికి వేల ఏళ్ల చరిత్ర కలిగి ఉంది.అయితే ఈ ఆలయానికి తరలివచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించింది.ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. ఈ ఆలయ పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రేపు భూమి పూజ చేయనున్నారు.

**శృంగేరి పీఠాధిపతుల సూచనలతో మాస్టర్ ప్లాన్**

బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు. శృంగేరి పీఠాధిపతుల వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ను రూపొందించారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని... భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచాలని నిర్ణయించింది

# మరో 15 ఏళ్లు కూటమిదే!

అంతటితో ఆగకుండా కూటమి కలిసి ఉంటే మరో రెండు సార్లు వారిదే అధికారం అని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. కూటమి విడిపోతే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దే హవా అని తేల్చారు. అయితే కూటమి కలిసి ఉంటేనే అనే షరతు పెట్టారు. పైగా వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వారంతా కలిసి ఉంటున్నారని కూడా అన్నారు ఉండవల్లి అరుణ్ కుమార్.

**రాజశేఖర్ రెడ్డి పై అభిమానం..**

ఎప్పటికప్పుడు సమకాలిన అంశాలపై విశ్లేషించే ఉండవల్లి అరుణ్ కుమార్.. జగన్మోహన్ రెడ్డి తప్పిదాల విషయంలో మాత్రం పెద్దగా మాట్లాడరు అనే విమర్శ ఉంది. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి తాను అభిమానించే రాజశేఖర్ రెడ్డి కుమారుడు కావడం వల్లనే అనే కామెంట్ ఉంది. ఇటీవల ఉండవల్లి అరుణ్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కూడా ప్రచారం నడిచింది. అయితే తాజా పరిణామాలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం లేదనిపిస్తోంది. అయితే తనకు రాజకీయాలు అంటే ఆసక్తి లేదని ఉండవల్లి చెబుతున్నారు. 2009లో రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత తనకు రాజకీయ ఆసక్తి తగ్గిపోయిందంటున్నారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి చాలా సలహాలు ఇచ్చేవారు ఉండవల్లి. కానీ ఆయన పెద్దగా పట్టించుకోలేదు. అందుకే ఇప్పుడు ఉండవెల్లి పెద్దగా సలహాలు ఇవ్వడం లేదు జగన్మోహన్ రెడ్డికి.

**రెండుసార్లు ఎంపీగా..**

రాజశేఖర్ రెడ్డి 2003లో పాదయాత్ర చేశారు. ఆ సమయంలోనే ఉండవల్లి అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజశేఖర్ రెడ్డి ఆయనకు రాజమండ్రి పార్లమెంట్ స్థానం ఇప్పించారు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఉండవల్లి పార్లమెంట్లో అడుగు పెట్టారు. 2009లో సైతం రెండోసారి రాజమండ్రి పార్లమెంట్ టికెట్ రాజశేఖర్ రెడ్డి వల్ల వచ్చింది. ఆ ఎన్నికల్లో సైతం గెలిచారు ఉండవల్లి. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. కానీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాత్రం ఆయన వెంట నడవలేదు. 2014లో కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించడంతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన ఉండవెల్లి సమకాలిన అంశాలపై విశ్లేషకుడి అవతారం ఎత్తారు.

**విభిన్న విశ్లేషణ..**

అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణలో జగన్మోహన్ రెడ్డి ఫ్లేవర్, ఫీవర్ ఎక్కువగా కనిపిస్తుంది. అదే సమయంలో చంద్రబాబు పట్ల వ్యతిరేకత ఉంటుంది. అటువంటి ఉండవల్లి అరుణ్ కుమార్ మరోసారి ఏపీలో కూటమిదే అధికారం అని తేల్చి చెప్పడం విశేషం. కూటమి కలిసి ఉన్నంతకాలం వైసిపి టచ్ చేయలేదని కూడా తేల్చి చెప్పారు. ఆపై వైసీపీ ఉనికికి కూడా ప్రమాదం అని హెచ్చరించారు. ఇప్పుడు ఉండవల్లి అరుణ్ కుమార్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఆధ్యాత్మిక రాజకీయం!

కాంగ్రెస్ అంటే కేవలం మైనారిటీల పార్టీ మాత్రమే కాదు. భక్తితో పాటు శక్తి కలయిక అని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇటువంటి వాదనతోనే ముందుకు సాగారు కేసీఆర్. కానీ ఇప్పుడు రేవంత్ అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకోవడం అటు కెసిఆర్ తో పాటు ఇప్పుడు కాషాయ దళానికి సెగలు పుట్టిస్తోంది.

**దక్షిణ అయోధ్యగా భద్రాద్రి...**

సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల కీలక ప్రకటన చేశారు. భద్రాద్రిని దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. దీని వెనుక లోతైన వ్యూహం కనిపిస్తోంది. ఇటీవల భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం ఏకంగా రూ.351 కోట్లు తో భారీ మాస్టర్ ప్లాన్ ను సీఎం రేవంత్ స్వయంగా ప్రారంభించారు. ఒక్క భద్రాద్రి లోనే కాదు.. బాసర, వేములవాడతోపాటు మూసీ నది ఒడ్డున ఉన్న ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధిని కూడా వందల కోట్ల రూపాయలతో చేపడుతున్నారు. స్వయంగా సమీక్షలు చేస్తూ ఆగమ శాస్త్ర ప్రకారం పనులు జరగాలని అధికారులను ఆదేశించడం విశేషం. తద్వారా హిందుత్వ వాదాన్ని, హిందూ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలంగాణ సమాజానికి సంకేతాలు ఇస్తున్నారు.

**బిజెపికి ఛాన్స్ ఇవ్వకుండా**

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలంగా చొచ్చుకెళ్లేందుకు హిందుత్వ వాదాన్ని ప్రయోగిస్తోంది. అది జరిగితే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరం. దానిని గుర్తించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆ ఓటు బ్యాంకు బిజెపి వైపునకు వెళ్లకుండా కాంగ్రెస్ వైపు ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. దేవుళ్ళతో పాటు ఆలయాల విషయంలో కాంగ్రెస్ వెనుకబడి ఉందనే ముద్రను తొలగించేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారు. యాదాద్రి విమాన గోపురానికి బంగారం తాపడం



పనులనుంచి.. వేములవాడ, కొండగట్టు, బాసర సహా అనేక పుణ్యక్షేత్రాల అభివృద్ధి వరకు ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు హిందూ వాటర్లలో కాంగ్రెస్ పట్ల నమ్మకాన్ని బలంగా పెంచుతున్నాయి. బిజెపి ఒక్కదానికే హిందుత్వవాదం కాదు.. కాంగ్రెస్ పార్టీకి సైతం ఉంది అనే విధంగా రేవంత్ రెడ్డి చర్యలు ఉన్నాయి.

**మారిన కాంగ్రెస్ స్టాండ్..**

తెలంగాణలో ఆధ్యాత్మిక రాజకీయాలు పెరిగాయి. ముఖ్యంగా బీజేపీ హిందుత్వవాదంతో బలంగా ముందుకు వెళ్తోంది. ముందుగా నగరాలు, ఆ తరువాత పట్టణాలు, చివరకు గ్రామాలను ఆవహించే పనిలో ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మార్చుకుంది. మేం భక్తులం.. బిజెపి భక్తుల ముసుగులో ఉన్న రాజకీయం చేస్తోంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిండు శాసనసభలో ప్రకటించారు అంటే కాంగ్రెస్ వ్యూహం ఏంటో ఇట్టే అర్థమవుతుంది. మైనారిటీ ఓటు బ్యాంకు చెక్కు చెదరకపోవడం ఒకవైపు.. హిందుత్వ ఓటు బ్యాంకు యూటర్న్ తీసుకోకుండా రేవంత్ ఆధ్యాత్మిక రాజకీయం ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో కొత్త చర్చకు దారితీస్తోంది.

# జూరాలపై బ్రిడ్జి కమ్ బరాజ్

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టుకు ఎగువన కృష్ణానదిపై బ్రిడ్జి కమ్ బరాజ్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం జలసౌధలో ఆ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. బ్రిడ్జి కమ్ బరాజ్‌ను నిర్మించే ప్రాంతాన్ని ఎంపిక చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. జూరాల ప్రాజెక్టుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులో 1.66 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, నారాయణపూర్ జలాశయం నుంచి 0.5 టీఎంసీల ఊట నీరు వచ్చే అవకాశముందని అధికారులు వివరించారు. సకాలంలో ఈ నీరు రాకుంటే తాగునీటి అవసరాలకు 0.5 టీఎంసీల కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. గతేడాది కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని విడుదల చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. చివరిదశలో ఉన్న ఆయకట్టు పంటలకు భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. పంటల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికాబద్ధంగా నీటిని సమర్థ రీతిలో వినియోగించాలని, ఈ బాధ్యత ఆయా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు స్వయంగా తీసుకోవాలని చెప్పారు. ఆయకట్టు పంటలతోపాటు జలాశయాల్లో మిగిలి ఉన్న నిల్వలను తాగునీటి అవసరాలకు రక్షించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కింద 6.3 లక్షల ఎకరాల పంటల సాగు దాదాపుగా ముగిసిందని, అవసరమైన చోట సాగునీటి సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో కాల్వలకు నీటి సరఫరాను నిలుపుదల చేయడానికి ముందే తాగునీటి అవసరాలకు చెరువులను నింపుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో పూడిక తొలగింపునకు చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, చెరువుల్లో పూడిక తొలగింపునకు సాధ్యాసాధ్యాలతో ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**గండిపేట(క్రైం మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకుల ఆధ్వర్యంలో నెక్నాంపూర్ పాఠశాల వద్ద భారతదేశ మాజీ ఉప ప్రధాని, దేశ వ్యాప్తంగా బాబూజీగా ప్రసిద్ధిగాంచిన స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, మహిళా అధ్యక్షురాలు పట్లోల రూపారెడ్డి, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, రాజేందర్‌ప్రసాద్, ప్రవీణ్, మంజుల, దేవిప్రియ, వెంకట్, మహేందర్, శ్యాంసుందర్, నర్సింగ్‌రావు, రేఖ, రవిసాగర్, నాయకులు పద్మారావు, నరేందర్, రవికాంత్, రాజు, వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**దాడి చేయడం హేయమైన చర్య...**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్రాన్ని పురోభివృద్ధి పరచిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ శాసన సభ్యుని కార్యాలయంపై కొంత మంది అసాంఘిక శక్తులు అనుమతి లేకుండా హద్దు మీరి అతిక్రమంతో ప్రవేశించి మూక్కుమ్మడి దాడి చేసి రాళ్లు రువ్వడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ చర్యలను బీఆర్ఎస్ మణికొండ నాయకులు తీవ్రంగా ఖండిస్తూన్నారన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయానలి డిమాండ్ చేస్తూ వెంటనే తగిన చర్యలు చేపట్టాలిన రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## వర్సిటీలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

గండిపేట(క్రైం మిర్రర్): మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్. జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్ బాబుజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండ వేసి పుష్పాంజలి ఘటించారు. ఆయనతోపాటు విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ భారతదేశంలో హరిత విప్లవం అమలులో నాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. బంగ్లాదేశ్ ఏర్పాటు లో నాటి రక్షణ శాఖ మంత్రిగా కీలక భూమిక నిర్వహించారని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాలు

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆరాంఘర్ చౌరస్తాలో, రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కరణగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతవానికి విశేష సేవలు అందించిన మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి జయంతి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ భారతదేశానికి అఖండ భారత వానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆ మమానుభావుడి పరిశుద్ధాంతాలను ఆశయాలను ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని కుష్మసముద్రం గ్రామానికి చెందిన సున్నాల దస్తయ్య ముదిరాజ్ తండ్రి వెంకటయ్య (45) ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ లో తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని స్టేషన్కు తరలించారు. ఎలాంటి అనుమతులు లేనందువల్ల ట్రాక్టర్ ఓనర్ కమ్ డ్రైవర్ సున్నాల దసకయ్య ముదిరాజ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్‌బివిఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకోని అకడమీ అధికారులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా కుల వివక్ష, అంటరానితన నిర్మూళనకు ఆయన చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అకడమీలో నీ ఏకశిల భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలదండలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమీ డీఎస్పీలు తిరుపతి, జగదీష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, అడ్మిన్ మహేష్, క్వార్టర్ మాస్టర్ శ్రీను, ఫణి, లైజాన్ ఆఫీసర్ సిరాజు, ప్రవీణ్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, అవుట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రేషన్ బియ్యాన్ని అమ్మిన కొన్న వారిపై చర్యలు తీసుకుంటాం : కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎవరైనా అమ్మిన కొన్న వాటి వారిపై చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముగుదా రవితేజ ఎలాంటి అనుమతులు లేకుండా తన దగ్గర ఉన్న పిడిఎస్ రైస్ 31 బ్యాగులను, అలాగే అంగడి ప్రదీప్ రాజయ్య కుల్కచర్ల వారి దగ్గర 38 బ్యాగుల పిడిఎస్ రైస్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మూడు నెలలు అంటే ఏప్రిల్ మే జూన్ ఒకేసారిగా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్నారు. అది ఆసరాగా చేసుకొని అక్రమార్కులు తక్కువ ధరకు లబ్ధిదారుల దగ్గర కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రేషన్ బియ్యం కట్టుబడిన రవితేజ అలాగే అంగడి ప్రదీప్ లపై కేసు నమోదు చేసి నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.



## 'స్టార్టప్ స్టేట్' తెలంగాణ


హైదరాబాద్: భారతదేశంలో అత్యంత విజయవంతమైన 'స్టార్టప్ స్టేట్'తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమని చెప్పారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ సాధించిన ప్రగతిని వివరించారు. సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. 'మేము అవకాశాల కోసం ఎదురుచూడలేదు. వాటిని అందిపుచ్చుకోవడానికి అద్భుతమైన పాలసీలను తయారు చేశాం. మౌలిక సదుపాయాలను కల్పించాం. తద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధిని సాధించాం'అని కేటీఆర్ వివరించారు. 2027లో భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ కేవలం పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపే నాయకత్వానికి స్పష్టత ఉంటే జవాబుదారీతనం పెరుగుతుందని.. తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. భవిష్యత్తు గురించి కేవలం మాటలు చెప్పడం కంటే, దానిని మనమే సృష్టించడం ఉత్తమమైన మార్గమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాలే దేశాభివృద్ధికి ఇంజన్లు.. దీన్ని కేంద్రం గుర్తించాలి.. భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని కేటీఆర్ ప్రస్తావిస్తూ దేశాభివృద్ధి కేవలం ఒకే రకమైన విధానాల వల్ల కాకుండా ప్రతి రాష్ట్రం తనకున్న ప్రత్యేక బలాలను వినియోగించుకోవడం ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. 'భారత్ 28 ఇంజన్లుగల ఒక ఫార్ములా--1 రేసింగ్ కార్ లాంటిది. ప్రతి రాష్ట్రం తనదైన శైలిలో అభివృద్ధి చెందుతూ దేశ ప్రగతికి తోడ్పడాలి. అంతర్జాతీయ పెట్టుబడి నిర్ణయాలు చివరికి రాష్ట్రాలు, నగరాల స్థాయిలోనే జరుగుతాయి'అని కేటీఆర్ గుర్తుచేశారు. ఐటీ, పారిశ్రామిక రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు.2014 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ సాంకేతిక రంగం సాధించిన గణాంకాలను కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయాలు, పటిష్టమైన ఎకో సిస్టమ్ కారణంగానే హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు చిరునామాగా మారిందన్నారు. హైదరాబాద్‌లో అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందని, గూగుల్, ఆపిల్, మెటా, సేల్స్ ఫోర్స్, ఉబర్, మైక్రాన్ టెక్నాలజీ వంటి సంస్థలు తమ కీలక కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు చిరునామా తెలంగాణ మారిందన్నారు. టీ--హబ్, వీ--హబ్, టీ--వర్క్స్, టాస్క్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరణలకు పెద్దపీట వేసిందని కేటీఆర్ వివరించారు. స్కైరూట్ ఏరోస్పేస్, డారి?వన్ బాక్స్, జెనోటి, హైరేడియస్ వంటి యూనికార్న్ సంస్థలు హైదరాబాద్ నుంచి పుట్టుకురావడమే తెలంగాణ సత్తాకు నిదర్శనమన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



గండిపేట(క్రైం మిర్రర్): స్వాతంత్ర సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతవనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. మహనీయుడిని స్మరించుకోని ఆయన సేవలను గుర్తు చేసుకోని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్‌గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కుమార్, అజయ్, నందు, అంజద్, మురళీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ గ్రామంలో ఈ నెల 19న హిందూ సమ్మేళనం




**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ బుద్వేల్ గ్రామంలో ఈ నెల 19వ తేదీన హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తీర్మాణం చేశారు. హిందువుల ఐక్యమత్యంతో కుల, ప్రాంత, రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులలో మన సనాతన ధర్మం పట్ల, సంస్కృతి పట్ల, మన దేశ భక్తి పట్ల హింధువులలో చైతన్య పరిచే విధంగా హిందూ సమ్మేళనం నిర్వహించాలని బుద్వేల్ హిందూ సమ్మేళన నిర్వహన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అ్యధ్యక్షులుగా భాశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుక్కునూరి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో ఉపాధ్యక్షులుగా, కర్యాదర్శులుగా, సభ్యులుగా ఉప సమితిలుగా, మహిళా సమితి, సంస్కృతిక, ఆటలు సమితి, నిది సేకరణ సమితి, స్వాగత సమితి, ప్రచార సమితి, మీడియా సమితి, స్వచ్ఛంద సేవకుల సమితిలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ నెల 19వ తేదీన ఆదివారం శివాంజనేయ దేవాలయం ప్రాంగణం బుద్వేల్ గ్రామంలో సాయంత్రం 5.30 గంటల నుంచి 9 గంటల వరకు ఈ హిందూ సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు.

ఒక్క నిమిషం పరుగు పందెంలా సాగుతున్న మీ దైనందిన జీవితానికి కాస్త విరామం ఇవ్వండి. ఒక్కసారి ఆగి గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించండి మీరు ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి కళ్ళు మూసే వరకు చేసే ప్రతి పని వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటి? ఆ పనులన్నీ మీ ఆత్మతృప్తి కోసమా, లేక మిమ్మల్ని గమనిస్తున్న పదిమంది కళ్ళలో మెరుపు చూడటం కోసమా? కొత్త బట్టలు కొన్నప్పుడు, ఖరీదైన రెస్టారెంట్‌కు వెళ్ళినప్పుడు, లేదా వృత్తిలో ఒక మెట్టు పైకి ఎక్కినప్పుడు మీ మెదడులో మొదట మెదిలే ఆలోచన ఏంటి? వావ్, ఇది నాకు ఎంతో సంతోషాన్నిస్తోంది అనా? లేక దీన్ని ఫోటో తీసి పెడితే ప్రపంచం ఏమనుకుంటుంది? అనా? ఈ ప్రశ్నకు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా సమాధానం చెప్పుకోగలిగితే ఒక చేదు నిజం మన ముఖాన్ని తాకుతుంది. అదేమిటంటే మన జీవితాలు చాలావరకు మనకు చెందడం లేదు. అవి సమాజపు కళ్ళకు అలంకరించిన రంగుల అద్దాలుగా మారిపోయాయి.నేటి కాలంలో ×ఎజూతీవంం చేయడం" అనేది కేవలం ఒక అలవాటు కాదు, అదొక ప్రమాదకరమైన సామాజిక వ్యసనం. సోషల్ మీడియా అనే మాయాలోకం వచ్చిన తర్వాత ఈ పోకడ ఒక మహమ్మారిలా విస్తరించింది. ×అర్ఘుస్త్రతీఖుఎలో ఒక్క ఫోటో పోస్ట్ చేయడానికి ముందు, మనం తీసుకునే డజన్ల కొద్దీ రీ టేక్ లు దేనికి సంకేతం? మనలోని అభద్రతకు కాదా? ఆ ఫోటో కింద పడే ప్రతి లైక్ మన ఆత్మవిశ్వాసాన్ని నిర్ణయిస్తోంది. ప్రతి కామెంట్ మన ఉనికిని ధ్రువీకరిస్తోంది. అంటే, మన సంతోషం మన చేతుల్లో లేదు, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చే డిజిటల్ రియాక్షన్ మీద ఆధారపడి ఉంది.

ఇది కేవలం వర్చువల్ ప్రపంచానికే పరిమితం కాలేదు. మన నిజ జీవితంలోని ప్రతి అడుగులోనూ ఈ 'ప్రదర్శన బుద్ధి' కనిపిస్తోంది. పిల్లలను ఏ స్కూల్లో చేర్పించాలి? మన ఇంటి సోఫా సెట్ ఏ రంగులో ఉండాలి? పెళ్ళికి ఎంత ఖర్చు చేయాలి? ఈ నిర్ణయాల వెనుక మన అవసరం కంటే, లోకం ఏమనుకుంటుంది? అనే భయమే రాజ్యమేలుతోంది. మనం ఒక అదృశ్య జైలులో బందీలుగా మారాం, ఆ జైలు గోడల పేరు లోకాచారం . పరువు కాపాడుకోవడం సంస్కారం కావచ్చు, కానీ ఆ పరువు అనే భ్రమ కోసం మన సహజత్వాన్ని చంపుకోవడం ఆత్మహత్యతో సమానం.మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు దీనిని ాశీఎఖుశ్రీ ఖుశ్రీఅఘ్ఖఅశీఅ (సామాజిక ఆమోదం) అని పిలుస్తారు. నిజానికి మనిషి సంఘజీవి కాబట్టి, ఇతరుల ఆమోదం కోరుకోవడం సహజ సిద్ధమైన లక్షణం. ఆదిమానవుడి కాలంలో తెగ నుండి వెలివేయబడటం అంటే చావుతో సమానం. అందుకే అందరితో కలిసి ఉండటం, అందరి దృష్టిలో మంచిగా అనిపించుకోవడం అప్పట్లో మనుగడకు అవసరం.కానీ నేడు కాలం మారింది. మనం ఇప్పుడు అడవుల్లో లేము, అపార్ట్‌మెంట్లలో ఉన్నాం. అయినా మన మెదడులోని ఆ పాత సాఫ్ట్‌వేర్ ఇంకా అప్‌డేట్ అవ్వలేదు. అప్పుడు తెగ నుండి వెలివేస్తారనే భయం ఉంటే, ఇప్పుడు ఫేస్‌బుక్‌లో అన్‌ఫ్రెండ్ చేస్తారేమో, సమాజంలో తక్కువ చేసి చూస్తారేమో అనే భయం మనల్ని వెంటాడుతోంది. రూపం మారింది కానీ, ఆ మానసిక వేదన మాత్రం అలాగే ఉంది.మన తెలుగు సమాజంలో ఈ సమస్య ఇంకాస్త గాఢంగా ఉంటుంది. పరువు ప్రతిష్ఠ ,ముక్కు మొహం తెలియని పక్కింటి వారు వీరే మన జీవిత చిత్రకారులు. ఒక యువకుడు తనకిష్టమైన సంగీతాన్ని వదిలేసి ఇంజినీరింగ్‌లో చేరుతున్నాడంటే, అది వాడి ఇష్టం కాదు.. పక్కింటి అబ్బాయి డాక్టర్ అయ్యాడనే తండ్రిగారి అహానికి సమాధానం. ఒక అమ్మాయికి నచ్చిన రంగు కంటే, అత్తగారి బంధువులు మెచ్చే రంగుకే ప్రాధాన్యత లభిస్తుంది. ఇలా ప్రతి చిన్న విషయంలోనూ నిర్ణయం మనదే అయినా, దాని వెనుక ఉన్న సాక్ష్యం మాత్రం ఎప్పుడూ ఎదుటివారే అవుతున్నారు.ప్రముఖ మనస్తత్వవేత్త అబ్రహం మాస్లో మానవ అవసరాల గురించి చెబుతూ ావశ్రీట-ాచిఖుశ్రీఅఓఖఅశీఅ (ఆత్మ సాక్షాత్కారం) గురించి ప్రస్తావించారు. అంటే ఒక వ్యక్తి తనలోని పరిపూర్ణ సామర్థ్యాన్ని గుర్తించి, తనకోసం తాను జీవించడం. కానీ మనం ఆ స్థాయికి ఎప్పటికీ చేరుకోలేకపోతున్నాం. ఎందుకంటే మన శక్తినంతా ఇతరులకు నచ్చేలా ఉండటం అనే ప్రక్రియలోనే ఖర్చు చేస్తున్నాం.

ఇది ఒక విచిత్రమైన వైరుధ్యం మనం అందరికీ నచ్చాలని ఎంతలా తాపత్రయపడతామో, అంతగా మనకు మనం నచ్చడం తగ్గిపోతాం. వేదిక మీద నటిస్తున్న నటుడు ముసుగు తీసిన తర్వాత తన నిజ స్వరూపాన్ని చూసి భయపడే పరిస్థితి మనది. మనమంతా ముసుగులు వేసుకుని తిరుగుతున్నాం, ఒక్కోసారి ఆ ముసుగే మన అసలు ముఖం అని భ్రమపడుతున్నాం. గుర్తింపు కోరుకోవడం తప్పు కాదు. కానీ ఆ గుర్తింపు కోసమే బతకడం మాత్రం ప్రమాదకరం. మీరొక అద్భుతమైన పెయింటింగ్ వేశారు అనుకుందాం. దాన్ని ఎవరూ మెచ్చుకోకపోతే ఆ చిత్రంలోని కళ తగ్గిపోతుందా? లేదు కదా! మరి మీ జీవితం మాత్రం ఎందుకు ఇతరుల ప్రశంసల మీద ఆధారపడాలి?నీ జీవిత కథను నువ్వు రాసుకోకపోతే, ఎవరో ఒకరు రాస్తారు అది ఖచ్చితంగా వారికి నచ్చిన కథే అవుతుంది తప్ప నీ కథ అవ్వదు. మనం ఈ ప్రదర్శనల ప్రపంచం నుండి బయటపడి, ప్రశాంతమైన జీవితం వైపు అడుగులు వేయాలంటే మూడు సూత్రాలు పాటించాలి:ఏదైనా పనిచేసే ముందు నేను ఇది ఎందుకు చేస్తున్నాను? అని ప్రశ్నించుకోండి. అది మీ మనసు లోతుల్లోంచి వస్తున్న కోరికా లేక లోకం చూస్తుందనే భయమా? భయం నుండి పుట్టే ఏ పనీ శాశ్వత సంతోషాన్ని ఇవ్వదు. ప్రతిదీ గ్రాండ్‌గా, అద్భుతంగా ఉండాల్సిన అవసరం లేదు. పదిమందికి కనిపించే వైభవం కంటే, నీ మనసుకు తెలిసే ప్రశాంతత మిన్న. ఒక చిన్న ఇల్లు, నిజమైన ప్రేమాభిమానాలు ఉన్న కుటుంబం.ఇవే జీవితానికి అసలైన అర్థాన్నిస్తాయి. మీరు ఎవరి కోసం జీవిస్తున్నారో ఒక లిస్ట్ రాయండి. అందులో మీ పేరు మొదటి స్థానంలో ఉందా? లేకపోతే వెంటనే దాన్ని సవరించుకోండి. మిమ్మల్ని మీరు ప్రేమించుకోలేనప్పుడు, లోకం మిమ్మల్ని ప్రేమిస్తుందని ఆశించడం వృథా. మిత్రమా, ఈ సమాజం నిన్ను కీర్తించినా, విమర్శించినా నీ విలువలో మార్పు రాదు. ప్రకృతిని గమనించండి .ఒక పువ్వు తన అందాన్ని లోకానికి ప్రదర్శించాలని పూయదు, అది తన స్వభావం కాబట్టి పూస్తుంది. ఒక చెట్టు పక్షుల కోసం పండ్లను ఇవ్వదు, అది పండడం దాని నైజం. మనం కూడా అంతే.. మన సహజత్వాన్ని కోల్పోకుండా జీవించడమే నిజమైన శక్తి.ఈ రోజే ఒక నిర్ణయం తీసుకోండి. ఎవరినో ఇంప్రెస్ చేయడానికి అనవసరమైన భారాలు మోయకండి. అద్దంలో చూసుకున్నప్పుడు మీకు నచ్చే వ్యక్తిగా మారండి. ఎందుకంటే, జీవితం అనే ఈ అద్భుతమైన కావ్యాన్ని చదివేది లోకం కావచ్చు, కానీ ఆ ప్రతి అక్షరాన్ని అనుభవించేది మాత్రం నువ్వే. నీ జీవితాన్ని నీ చేతుల్లోకి తీసుకో నీలా నువ్వు బతుకు!

# బతుకు పుస్తకం: కథ నీది.. కలం ఎవరిది?



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం:డిసిసి ఉపధ్యక్షులు

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు చింతల సాయిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదలు ఎవరైన కార్పొరెట్ అసుపత్రిలో వైద్యం చేయించుకుంటే వారికి సిఎంఆర్ ఏఫ్ నుంచి ఆర్థిక సాహయం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ గ్రామనికి చెందిన సింగాయి రవి.వెంకన్న గారి భాగయ్య.మోమన్న విట్టల్.లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు ఆదివారం రోజున పంపిణీ చేసినట్లు కామారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షుడు చింతలి సాయి రెడ్డి తెలిపారు.ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.పేదల అభివృద్ధికి సంక్షేమమె కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్,ఉప సర్పంచ్ మంగలి సాయినాథ్,మాజీ ఎంపీటీసీ సుగురెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ జర నాగిరెడ్డి,వార్డ్ మెంబర్లు షాదుల్,షైక్ జలీల్,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త

### తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని విజ్ఞాన వెత్త అని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారి ప్రసంగించారు. అంబేద్కర్ సంఘాలు బహుజన నాయకులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని కోర్టు నుండి సరదా గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శారదా గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత బాబు జగ్జీవన్ రామ్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా ఎన్నో పదవులు చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి అని వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు హైకోర్టు అడ్వకేట్ కడుమూర్ ఆనంద్ కుమార్, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ కుల్కచర్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకమగులయ్య, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశు రాం రెడ్డి, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు ఎరవాండ్ల రాములు, బహుజన నాయకులు దేవుని కూడా వెంకటయ్య, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎనలేనివి



**చౌటుప్పల్, ఏప్రిల్ 5,క్రైమ్ మిర్రర్ :** సమత వాది మాజీ ఉప ప్రధాని మాహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ 119వ, జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం, ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సీనియర్ నాయకులు బోదుల నర్సింహా మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1934-35లో అంటరానివారికి సమానత్వం సాధించడానికి అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క స్థాపనలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. సామాజిక సమానత్వం, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడాడని అన్నారు.దళితులకు ఓటు హక్కును మొదటిసారిగా డిమాండ్ చేశాడని గుర్తు చేశారు . భారతదేశంలో అత్యధిక కాలం కేబినెట్ మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా కూడా ఆయన మరో రికార్డును సొంతం చేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డా బి అర్ అంబేద్కర్ యువజన సంఘం చౌటుప్పల పట్టణ కమిటీ అధ్యక్షులు బోదుల లింగస్వామి , ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, సీనియర్ నాయకులు ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య , ఆరుట్ల యాదయ్య,బోదుల స్వామి,పుర్రు శంకర్ , ఆరుట్ల నరేష్ , ఉదరి రాకేష్ , బోదుల గణేష్ , ఆరుట్ల విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ టి.వి. పుల్లంరాజు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షు నిగా డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల పీఆర్ హోటల్ బాంక్వెట్ హాల్‌లో జిల్లా కమిటీ మహిళా యువజన సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో జరిగాయి. రాష్ట్ర కమిటీ ప్రతినిధి ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నికల అధికారిగా ఆదూరి కళాధర్ రాజు పర్యవేక్షకులుగా ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.అధ్యక్షునిగా డాక్టర్ పుల్లంరాజు గతంలో ఖమ్మం పట్టణ జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా అలాగే ఖమ్మం భట్రాజు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా విశేష సేవలందించిన డాక్టర్ పుల్లంరాజును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. జిల్లాలో పలు ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత.ప్రధాన కార్యదర్శిగా సరికొండ రవికిరణ్ రాజు కోశాధికారిగా తంగెళ్ల వినోభారాజు తో పాటు మరో 18 మందితో కూడిన నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిం చారు.మహిళా విభాగం అధ్యక్షురాలుగా అంపో జ్వాలం అరుణాదేవి కార్యదర్శిగా రాళ్లబండి నిర్మల కోశాధికారిగా సరికొండ విజయలక్ష్మి తో పాటు మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం:కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఏప్రిల్ 5: (క్రైమ్ మిర్రర్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన 119వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మేయర్ దర్శి మధుకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా, పలు కీలక శాఖల మంత్రిగా సేవలందిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ సామాజిక సమానత్వానికి బాటలు వేశారని అన్నారు.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం అందరి బాధ్యత అనిపేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## సీయోను నివాస ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**కోదాడ ఏప్రిల్ 05 క్రైమ్ మిర్రర్:** కోదాడ: పాస్టర్ జాన్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏసుప్రభు వారు మరణించి మూడో దినమున తిరిగి లేచిన దినమును ఈస్టర్ పండగ క్రైస్తవులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పునరుద్ధానం క్రైస్తవుల గొప్ప విశ్వాసం యేసు ప్రభువు తిరిగి లేవడం ద్వారా క్రైస్తవుల నిరీక్షణ అని ఆయన అన్నారు. ఈ పండక్కు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో గీతాలాపన చేస్తూ దేవుని స్తుతించారు చిన్న పిల్లల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి పెద్దలు చెప్పిన శుభాకాంక్షలు స్త్రీల ప్రార్థనలు ఈ పండుగకు ఆకర్షణగా నిలిచాయి. ప్రత్యేకంగా ప్రతిరోజు ఏకజామున ప్రార్థించే ప్రార్థన పరులైన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీయోను చర్చి సంఘ ప్రజలు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి :ఐద్వా డిమాండ్



**భువనగిరి, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల అధ్యక్ష , కార్యదర్శులు రాసాల నిర్మల , కొండమడుగు నాగమణి డిమాండ్ చేసినారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఐద్వా ఇంటింటి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడితే మహిళలకు నెలనెలా 2500 రూపాయలు ఇస్తామని, పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి డబ్బులతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడిచిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూమిలేని ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయడం లేదని అన్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణము అమలు చేస్తున్న పట్టణాలకు తప్ప గ్రామాలకు ప్రభుత్వ బస్సులు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ అన్నారు కానీ అందరికీ రావడం లేదని, పెన్షన్ పెంపుదల లేదని, వృద్ధ మహిళలకు, భర్తలు చనిపోయిన వితంతులకు, ఒంటరి మహిళలకు గత ఆరేడు సంవత్సరాలుగా పెన్షన్లు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వము ఇవ్వడం లేదని విమర్శించారు. మరో పక్క ఉపాధి హామీ పథకంలో నూటికి 90 శాతం పనిచేస్తున్న మహిళలకు జాబు కార్డు కోసం ఎవరన్న దరఖాస్తు చేసుకుంటే ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్న సరిగా అమలు కావడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, మహిళల రక్షణ కోసం ఐక్యంగా మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలని నిర్మల నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూసరి మానస, బుగ్గ రేణుక, కొండమడుగు భూమమ్మ, రాసాల వెంకటమ్మ , అన్నంపట్ల మైసమ్మ, రాసాల గ్రహణమ్మ , అన్నంపట్ల భాగ్యమ్మ , కొండమడుగు నవనీత, అన్నంపట్ల తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వర న్యాయం కావాలి : బొంతు రాంబాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వరమే పరిహారం అందించాలని మరియు ప్రభుత్వం రైతులకు ఒక్కోటికి కి 2000 రూపాయలు చొప్పున సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ మధిర నందు బాధిత రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ దురదృష్టవశాస్తూ సంభవించిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం వల్ల రైతులు తమ సర్వస్వాన్ని పోగొట్టుకున్నట్లు అయింది అని అన్నారు. మిర్చి పంట సాగు చేయడం అంటే నిరంతరం తెగుళ్లతో ప్రకృతితో మార్కెట్తో యుద్ధం చేయాల్సి వస్తుందని అన్నారు అన్నిటిని దాటుకొని పంట చేతికి వస్తే వచ్చిన పంటను స్టోరేజీ నందు భద్రపరిస్తే అగ్ని ప్రమాదానికి దగ్ధమైన విషయం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు అప్పుల ఊబిలో ఉన్న మిర్చి రైతులు ఆశలను ఈ అగ్ని ప్రమాదం బుగ్గిపాలు చేసిందని అన్నారు ఇన్సూరెన్స్ కంపెనీ జాప్యం చేయకుండా వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆలస్యం అయ్యే కొద్దీ రైతులకు అందే పరిహారం అప్పులను పెంచుతుందని అన్నారు అధికా రులు ప్రజాప్రతినిధులు వేగవంతంగా పారదర్శకంగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు సంఘం డివిజన కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు గువ్వల సీతారెడ్డి మరియు వెంకటరెడ్డి బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధిత రైతుల పక్షాన పోరాడేందుకు 30 మందితో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ కన్వీనర్ గా దివ్వెల వీరయ్య మరియు కో కన్వీనర్ గా గువ్వల సీతారామరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. బాధిత రైతుల పక్షాన కమిటీ పని చేస్తుందని తెలియజేశారు



## తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ టి.వి. పుల్లంరాజు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షునిగా డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల పీఆర్ హోటల్ బాంక్వెట్ హాల్లో జిల్లా కమిటీ మహిళా యువజన సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర కమిటీ ప్రతినిధి ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నికల అధికారిగా ఆదూరి కళాధర్ రాజు పర్యవేక్షకులుగా ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.అధ్యక్షునిగా డాక్టర్ పుల్లంరాజు గతంలో ఖమ్మం పట్టణ జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా అలాగే ఖమ్మం భట్రాజు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా విశేష సేవలందించిన డాక్టర్ పుల్లంరాజును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. జిల్లాలో పలు ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత.ప్రధాన కార్యదర్శిగా సరికొండ రవికిరణ్ రాజు కోశాధికారిగా తంగెళ్ల వినోభారాజు తో పాటు మరో 18 మందితో కూడిన నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.మహిళా విభాగం అధ్యక్షురాలుగా అంపోజ్వాలం అరుణాదేవి కార్యదర్శిగా రాళ్లబండి నిర్మల కోశాధికారిగా సరికొండ విజయలక్ష్మి తో పాటు మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు : భారత మాజీ ఉప ప్రధాని



డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్పేట్ ఎక్స్ రోడ్ లోని మహనీయుల విగ్రహాలా వద్ద మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్ అధ్యక్షతన, మరియు కార్యక్రమ కమిటీ నిర్వాహకులు దాసరి కిరణ్, రాజలింగం, బొమ్మ దయాకర్, బాబు, దాసరి శ్రీకాంత్ లతో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు వంటేరు నర్సింహ్మ రెడ్డి, జజాల మల్లారెడ్డి, వంగ శ్రవణ్ కుమార్ రెడ్డి(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో నేటికీ కొనసాగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాడుదాం...

**భువనగిరి, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** బాబు జగ్జీవన్ రామ్ జయంతి స్ఫూర్తితో నేటికీ కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండమడుగు నర్సింహ, అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చినారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం నర్సింహ, కృష్ణ లు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు, అంతరాల వ్యవస్థ మీద ధిక్కారస్వరమెత్తిన ధీరుడు, సాంఘిక దురాచారాల మీద యుద్ధం ప్రకటించిన యోధుడు, స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సమరం సాగించిన వీరుడు, అణగారి వర్గల హక్కుల గొంతుకై దశ దిశలా తమ మాటను వినిపించిన వీరుడు బాబు జగ్జీవన్ రామ్ ని తెలిపారు. నాడు జగ్జీవన్ రామ్ రైల్వే మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తెచ్చి కార్మికుల పక్షాన, రైతుల పక్షాన, పేదల పక్షాన చట్టాలను రూపొందిస్తే నేడు మనువాద బీజేపీ ఆ చట్టాలను రద్దు చేస్తూ బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు, నయా ధనికులకు, భూసాములకు అనుకూలంగా చట్టాలను రూపొందిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన, నేటికీ దేశవ్యాప్తంగా దళితులపైన జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



### దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బాలానగర్,ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వం, దళితుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్ రావు, కోశాధికారి సుంకే దీప్తి, సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, జేరిపోతుల రవీందర్ రావు, అశోక్ చిత్తారి, ఉపాధ్యక్షుడు మోతె బాలరాజు, మహంకాళి సూర్యనారాయణ, ఎడ్ల ప్రభాకర్, కనకం రవి, అమర్ నాథ్, హెచ్ఎఎల్ అశోక్, అదిముల్ల రాము, రమేష్, సత్యనారాయణ, మధు, బాబా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# దేశం గర్వించదగ్గ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం..జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి



**చౌటుప్పల్, ఏప్రిల్ 5, క్రైమ్ మిర్రర్:** భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు మాజీ ఉప ప్రధాని డా,, బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కడు పేదరిక దళిత జాతి నుండి ఎదిగిన మహానేత అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి, అంబేద్కర్ కి అండగా నిలిచిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసి, అనేక చట్టాల రూపకర్తగా నిలిచిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ గారికి యావత్ భారతదేశం రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. అనాడు కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న గొప్ప నిర్ణయాలే ఈనాడు అనేక కోట్లమంది ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి యాదయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతల సాయిలు, సుక్క సుదర్శన్, సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దొనకొండ కృష్ణ, నాయకులు బద్రి గాలయ్య, బోయ సృజన్, ముత్యాల గణేష్, తళసింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, సతీష్ లు పాల్గొన్నారు.



# ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్ రామ్: సర్పంచి మందుల నాగయ్య

**కోదాడ, ఏప్రిల్ 05 ( క్రైమ్ మిర్రర్ ):** ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని సర్పంచి మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమపంగు గాంధీ అధ్యక్షతన బాబు జగజ్జీవన్ రావు 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి మందులు నాగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్లా జయసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ అండ్ ఎమ్మార్పీఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు సురవరపు వంశీని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా భారతదేశానికి ఎంతో సేవ చేశాడని ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టాడని ఆ మహోన్నతమైన నాయకుడిని స్మరించుకోవడం నేటి రాజకీయాలలో అటువంటి నాయకులను పోలి నడుచుకోవడం మన అదృష్టంగా భావించాలని వరప్రసాద్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ దాత పులి తిరుపతి బాబు, సోమపంగు శ్రీను, సీఎం శీను, ఇస్సాకు, పున్నయ్య, గామయ్య, బిక్షం, కరుణాకర్, మాదాసి నాగరాజు, కరుణాకార్, బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ .. సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. అలాంటి మహనీయుల సేవలు మరువలేని వని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, వార్డు సభ్యులు గణం శివశంకర్, బాలగోని మల్లేష్,రొమ్ముల సత్యం, గ్రామ పెద్దలు రాచకొండ కృష్ణయ్య, వల్లూరి గాలయ్య, కొమ్ము మల్లేష్, గూడూరు రాజశేఖర్,సిరిపంగి శివాజీ,గ్రామపంచాయతీ సిబ్బంది నందిపాటి అండాలు, రొమ్ముల క్రాంతి, అంతటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్. ఎర్నేని కుసుమ బాబు

**కోదాడ ఏప్రిల్ 05 క్రైమ్ మిర్రర్:** కోదాడ: రోడ్డు పైకి మురుగు రాకుండా చర్యలకు ఆదేశాలు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విధంగా పనులు చేస్తే సహించేది లేదని అధికారులకు హెచ్చరిక. కోదాడ పట్టణ ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి. మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.కోదాడ మునిసిపల్ పరిధిలోని 13 వ వార్డు నయా నగర్ అనంత గిరి రోడ్ లో డ్రైన్ కట్టినా రోడ్డు పైకే మురుగు అనే వార్త పై స్పందించిన కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు స్పందించారు. ఆదివారం అవార్డు కౌనిలర్ గుర్వమ్మ సైది బాబు తో కలిసి రోడ్డు పైకి వస్తున్న మురుగును పరిశీలించారు.



# తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

## బేతేలు చర్చిపాస్టర్ నందిగామ అమృత రెడ్డి పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాష్ రావు





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి.ఉమా గ్రేస్ పిండిప్రోలు చర్చి పాస్టర్ వేముల ప్రకాశం లత మాట్లాడుతూ అసత్యం పై సత్యం, చీకటిపై వెలుగు విజయమే ఈస్టర్ అని వారు పేర్కొన్నారు ఆదివారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు, మాదిరిపురం, బీరోలు, కాకరవాయి, ఏలూవారి గూడెం, గోపాలపురం, మేడిదపల్లి, పలు గ్రామాల్లో సిఎస్ఐ ఆర్ సి ఎం మేడగది బేతేలు ప్రార్థన మందిరాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏలువారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ నందిగామ అమృత రెడ్డి పిండిప్రోలు సి ఎస్ ఐ పరిశుద్ధ సిలువ దేవాలయంలో చర్చి పాస్టర్ వేముల ప్రకాష్ రావు లు మాట్లాడుతూ యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప విముక్తులను చేయడం కోసం గుడ్ ఫ్రైడే రోజున మరణించి మూడవ రోజైన ఆదివారం రోజున మరణాన్ని గెలిచి తిరిగి లేచిన రోజే ఈస్టర్ పర్వదినం అని మానవాళి కోసం తన ప్రాణం పెట్టి సమాధి గెలిచి తిరిగి లేచిన ఏకైక దేవుడు యేసుక్రీస్తు ప్రభువు మాత్రమేనని హింస ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి ప్రేమ క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించడానికే సమాధి నుండి సజీవుడై తిరిగి లేచిన క్రీస్తును ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ప్రేమ క్షమ సమానత్వం అనే క్రీస్తు బోధలను అనుసరించాలని యేసుక్రీస్తు బోధనలు ద్వేషాలు విద్వేషాలు లేని ప్రేమ శాంతి సమానత్వం గల సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలోఈ ఏలు వారిగూడెం బేతేలు చర్చి పాస్టర్ అమృత రెడ్డి.సిస్టర్ ఉమా గ్రే స్,పాల్ రెడ్డి, ఆమోతి రెడ్డి,యోనా రెడ్డి, సంపత్ రెడ్డి,శాంత కుమార్, షడ్రక్ స్టీఫెన్ కాలేబ్ అవరోణ్ పవన్ నిఖిల్ డేవిడ్ రాజు ఏలు వారి గూడెం చర్చి సంఘ పెద్దలు తో పాటు తిరుమలాయపాలెం సి ఎస్ ఐ చర్చి పాస్టర్ జార్జి, పిండిప్రోలు సిఎస్ఐ పాస్టర్ వేముల ప్రకాశం రిటైర్డ్ పాస్టర్ కామల్ల యోహాన్,బీరోలు సి ఎస్ ఐ చర్చి పాస్టర్ బి సామేలు,కాకరవాయి సిఎస్ఐ చర్చి పాస్టర్ ప్రవీణ్, చౌటపల్లి చర్చి పాస్టర్ గిద్యోను, సుబ్లేడు సిఎస్ఐ చర్చి పాస్టర్ పరిమళరావు,మేడిదపల్లి సి ఎస్ ఐ చర్చి పాస్టర్ జి రమేష్ ,మాదిరిపురం చర్చి పాస్టర్ పరిమళరావు మేడ గది ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ జాన్ మత్తయి పాస్టర్ పప్పుల యోహాన్ పాస్టర్ టెంకటి ప్రకాశం సంఘ పెద్దలు పప్పుల దానియేలు గోపోజి చిరంజీవి పప్పుల మాణిక్యరావు వెన్నెమల్ల లుదియా తిరుమలాయపాలెం పాస్టర్ సెక్రెటరీ పద ముత్తు కిరణ్ కుమార్ ఉప్పుల రాజేష్ జమ్మి జయపాల్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తూమాటి హాజరయ్య ఉబ్బని సుందర్ ఉబ్బని చిన్ని నూక తొట్టి సాల్మన్ రాజ్ ఉండేటి ధర్మరాజు ఆనందరావు పూజ సురేష్ అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఆదివారం రోజు భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరెళ్ళరమేష్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సోమనబోయిన నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఉప్పల నరసయ్య, నార్కట్పల్లి సహదేవ్,జోగు సాయిలు,నార్కట్పల్లి మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ వెల్మేనేటి లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# యాదవులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి

**నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని వక్తల డిమాండ్**

**ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి**

**ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో**

**పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మల్లి బాబు యాదవ్**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులపై చిన్నచూపు చూస్తున్నాయని, యాదవుల జనాభా 18% ఉన్నప్పటికీ జనాభాకు తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని, అందుకే రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు సంఘటిత శక్తిగా ఉంటే రాబోయే రోజులలో యాదవులకే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సన్మాన గ్రహీత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తి, వ్యవసాయంతోపాటు విద్యకు ప్రాధాన్యత నివ్వాలని, చదువుకున్న వాళ్ళకే రాజకీయ పరిజ్ఞానం ఉంటుందని, విద్యాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఆర్థిక సహాయం చేస్తానని, అన్ని వర్గాల రాజకీయాలు అయిపోయాయని, రాబోయే తరం రాబోయే రాజకీయ భవిష్యత్తు యాదవులయిదేననిఏ అవకాశం వచ్చినా, ఏ సమస్య వచ్చినా ఐక్యంగా ఉండే సాదించాలని పిలుపునిచ్చారు. వక్తలు మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ యువజనజిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, గంగదేవుల లోకేష్ యాదవ్, వాగదాని పుల్లారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలకు, కొట్లాటలకు ఉద్యమాలకు ప్రాణాలు పోగొట్టుకోవడానికి యాదవుల ను అగ్రకులాలు వాడుకుంటున్నాయని మనమందరం ఐక్యంగా ఉంటే రాజకీయ పదవులు మనకే వస్తాయని, పేర్కొన్నారు. మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ప్రకటించాలని, ఖమ్మం గొర్రెల మార్కెట్ యార్డు కొరకు నిధులు మంజూరు చేయాలని, కోకాపేట లోని యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించాలని,తదితర వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్లు లోడిగ వెంకన్న, దుబాకుల వెంకటేశ్వర్లు, చంద్రకాని రమణ తెల్లబోయిన వెంకటరమణ, మేకల మల్లిఖార్జున రావు,దుబాకుల శ్రీనివాస్, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, కంబాల ముసలయ్య, ఎడ్ల వేణు వేల్పుల కుమార్, అడ్డగోడా ఐలయ్య, మంద నాగేశ్వరావు,పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్,అల్లిక అంజయ్య,బుక్కా కృష్ణవేణి, ఎనిక రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, యరగొర్ల హనుమంతరావు, చంద్ర కాని గురుకృష్ణ, వెన్నపూసల సీతారాములు, మొగిలి అప్పారావు,బోళ్ల గంగారావు , కుటుంబరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు,వెన్నవెల్లి వీరయ్య దూళిపాల రాంబాబు, మారుతి ఎట్టయ్య, మల్లెబోయిన శ్రీనివాస్, బోయిన కుమారి,ఏనుగు మహేష్, మాలాది శిరీష, చంద్రకాని రాము,మరియు సర్పంచులు ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా చండూరు హైస్కూల్ 2000--01 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** 2000--01 విద్యాసంవత్సరంలో చండూరు హైస్కూల్లో 10వ తరగతి చదివిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను దర్వేశ్పురం వేదికగా ఘనంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, గౌరవ ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.అందరి సహకారంతో రాము, బెల్లంకొండ శేఖర్, ఐ. చిదానందం, మనోహర్, జ్యోతి, జయమ్మ తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ప్రారంభ వేడుక కార్యక్రమం ప్రారంభంలో గౌరవ ఉపాధ్యాయు లను ఘనంగా వేదికపైకి ఆహ్వానించారు.ప్రతి ఉపాధ్యాయుని పరిచయం చేస్తూ, 2001 సంవత్సరం నుండి ఇప్పటి వరకు వారి విద్యా ప్రయాణం, బోధనా సేవలు, విద్యార్థులపై చూపిన ప్రభావాన్ని వివరించారు .కార్యక్రమానికి హాజరైన గౌరవ ఉపాధ్యాయులు: నర్సింహా రెడ్డి ,ప్రధానోపాధ్యాయులుపరమేశం తెలుగు ఉపాధ్యాయులు,నారాయణ రెడ్డి గారు పిఈటి,రామారెడ్డి -సైన్స్ ఉపాధ్యాయులు,మల్లయ్య -- గణిత ఉపాధ్యాయులు,టి. నర్సింహా -- గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.వారి సేవలు, విద్యార్థుల జీవితాలపై చూపిన ప్రభావం, ప్రత్యేక బోధనా విధానాలను ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమానికి డా. ఐ. చిదానందం వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారు.విద్యార్థుల అనుభవాల పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వేదికపైకి వచ్చి తమ పరిచయాలు, జీవితంలో సాధించిన విజయాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. ప్రతి విద్యార్థి సుమారు ఐదు నిమిషాల పాటు ప్రసంగిస్తూ పాఠశాల ప్రత్యేకతలు,అప్పటి ఉపాధ్యాయుల జ్ఞాపకాలు,గుర్తుండిపోయే సంఘటనలు, స్కూల్ నుండి ఇప్పటి వరకు జరిగిన జీవన ప్రయాణం, మార్పులు, అనుభవాలువంటి అంశాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఉపాధ్యాయుని గురించి ఒక విద్యార్థి ప్రత్యేక జ్ఞాపకాన్ని పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సిల్వర్ జూబ్లీ వేడుకలు పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసుకుంటూ గురు–శిష్య బంధాన్ని మరింత బలపరిచిన కార్యక్రమం నిలిచింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జెల్ల రాము, మస్న మల్లికార్జున్, నరేందర్, బెల్లంకొండ శేఖర్,బోడ భాస్కర్, గంజి మల్లేష్, రామలింగేశ్వర్, సైదులు,గుంటి రమేష్, కాసాల జనార్ధన్ రెడ్డి,పెదగాని వెంకన్న గౌడ్,సదానందం, రాపోలు ప్రభాకర్,సంగేపు మల్లికార్జున్,తందారి రవి,మారవోని శ్రీను, బాల,నక్కపోతు సురేష్,జనార్ధన్ రెడ్డి సంగెపు మల్లేష్,కర్నాటి నగేష్, రాపోలు సుమన్, వర్కాల నవీన్,శేఖర్,శంకర్,ప్రకాష్,రాజు,రవి,వెంకన్న నరసింహ, సత్యం తదితరులు పాల్గొన్నారు...

# గాయత్రీ నగర్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**మజ్జిగ పంపిణీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రీ నగర్ డివిజన్, వివేకానంద కాలనీలో ఆదివారం ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు పవన్ నాయుడు, ప్రభాకర్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభమైన వెంటనే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు ప్రేమ కుమార్ ను శాలువాతో సత్కరించి తమ గౌరవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జల్లా రవి, తుంగల రామారావు, సూర్యనారాయణ, అద్దాల వీరబాబు, ప్రసాద్, రామ్, గౌతమ్ తో పాటు వీర మహిళలు లక్ష్మి, వరమ్మ, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడికాలంలో ప్రజలకు చల్లని ఉపశమనం అందించే ఈ విధమైన సేవా కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి.

## మోత్కూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా భీమిడీ తిరుమల్ రెడ్డి ఏకగ్రీవం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ముశీపట్ల గ్రామానికి చెందిన భీమిడీ తిరుమల్ రెడ్డిని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య ఆదేశానుసారం మోత్కూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గూధే మదుసుధన్ యాదవ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోత్కూర్ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల,బిజెపి అడ్డగూడూర్ మండల అధ్యక్షులు ననుబోతుల సైదులు, బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌర్ శ్రీనివాస్ గుప్తా, గుంటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి లో ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి



**చౌటుప్పల్,ఏప్రిల్ 5,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కమిటీ అధ్యక్షుడు ఊదరీ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకయ్య ,4 వ వార్డు కౌన్సిలర్ ఉదరీ యాదయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజారత్నం లు ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గ్యార కిష్టయ్య, గౌరవ సలహాదారులు ఊదరి బాబురావు, ఊదరి కిషోర్,బొజ్జ బుచ్చయ్య, దాసరి లింగస్వామి, ఉప్పలపల్లి లింగస్వామి, ఇప్ప వెంకటేష్, ఊదరి శ్రీనివాస్, ఎడ్ల లింగస్వామి, ఊదరి సురేష్, ఊదరి గణేశ్ , ఊదరి మహేశ్, జనగాం సురేశ్ ,ఊదరి సుభాష్, దాసరి వినయ్, దాసరి సాయితేజ, కొండగడప వివేక్ ,ఉదరీ ప్రకాశ్ ఉబ్బు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న రైతులకు మద్దతు ధర అందించాలి

**మార్క్ ఫెడ్ ధరలకే మొక్కజొన్న కొనుగోలు చేయాలి**

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వం 2025-26 సీజన్‌కు మొక్కజొన్న కనీస మద్దతు ధరను (ఎం ఎస్ పి) ?2,400 గా ప్రకటించినప్పటికీ, చాలా చోట్ల రైతులకు ఆ ధర దక్కడం లేదనీ సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ ఆదివారం అన్నారు తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది ఈ జనరల్ వారికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వశీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మార్ఫెడ్ ధరకే మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని తేమ శాతం పేరుతో దళారులు తక్కువ ధరకు దళారులకు ?1,600 నుండి ?1,800 కే అమ్ముకుంటున్నారు. దీనివల్ల క్వింటాల్‌కు ?600 నుండి ?800 వరకు నష్టపోతున్నారు. సిండికేట్లు: మార్కెట్ యార్డుల్లో కొనుగోలుదారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు అడుగుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.అని వారు అన్నారు పంట చేతికి వచ్చిన 15–20 రోజుల వరకు కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం రైతులకు పెద్ద శాపంగా మారింది. నిల్వ చేసుకునే సదుపాయం లేక, వర్షాలకు పంట తడిసిపోతుందనే భయంతో రైతులు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని మొక్కజొన్న కేంద్రాలను మండల కేంద్రాలలో ఏర్పాటు చేసి రైతులు దగ్గర నేరుగా కొనుగోలు చేయాలని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలేపొంగు నాగయ్య పార్టీ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరస్వామి బ్రహ్మచారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,పట్టాభి,పేరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు,

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ మరియు బడంగ్ పేట్ డివిజన్ లలో స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అందరికీ ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, బొల్లపల్లి కుమార్, మేకల సంజీవ, సూర్ణగంటి విజయ్, బీజే ఆర్ యూత్ బాలాపూర్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**తుర్కయంజాల్, ఏప్రిల్ 5:** ఈనెల 18న తుర్కయంజాల్‌లో జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయంతం చేయాలని సమితి అధ్యక్షుడు సామ భీంరెడ్డి పిలుపునిచ్చారు. యంజాల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ రాగన్నగూడ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో హిందూ సమ్మేళనం జరగనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మెళ్ళూరి నవీన్ శర్మ, జయరాం గురుస్వామి పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పెద్దలతో మార్గదర్శనం ఉంటుందని, వివిద రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో సమ్మేళనం ఆకట్టుకునేలా ఉంటుందని పేర్కొన్నారు. హిందూ బంధువులందరూ హాజరై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శులు శంకర్‌రావు, మల్లెల ప్రేమ్‌సాయి, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు, సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

## సామాజిక న్యాయం కోసం భరీగీసి కొట్లాడిన జగమెరిగిన జన నేత బాబు జగ్జీవన్ రామ్

### ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలమాలతో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి అనంతరం ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం డా॥ బాబూ జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలు చేశారని ఈ దేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికింది జగజ్జీవన్ రామ్ అని శాసనసభ్యుడిగా మంత్రిగా కేంద్రమంత్రిగా 50 ఏళ్ల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక శాఖలకు మంత్రిగా పనిచేసి ప్రతీ శాఖకు వన్నె తెచ్చిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. అట్టడుగు వర్గాల్లో పుట్టి దేశ ప్రధాన మంత్రి స్థాయికి వెళ్ళవలసిన వ్యక్తి ఉపప్రధానిగానే మిగిలి పోవడానికి ప్రధాన కారణం ఆయన దళితుడు అవ్వటమేనని నేటికి బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని ఆయనకు భారతరత్న



ప్రకటించి నిజమైన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ మండల కో కన్వీనర్ మందుల విజయ్ మాదిగ,సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,పట్టణ నాయకులు వేముల నర్సింగ్ రావ్ మాదిగ,కనుకుంట్ల మహేష్ మాదిగ,కొంగరి విద్యాసాగర్ మాదిగ,ఇంజమూరి రమేష్ మాదిగ,బీసీ సంఘం నాయకులు గడ్డం వీరాస్వామి గౌడ్,తవిటి రాజు ముదిరాజు,మైనార్టీ సంఘం నాయకులు మజీద్, గడ్డం గణేష్, రవి, వెంకటయ్య మాదిగ, నర్సింహ్మా ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించిన వెల్లంకీ ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్05:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకీ గ్రామం ఆదివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ కూడా బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ దంపతులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది . వారు అంగీకరించి వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో చేర్పించి వెల్లంకి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరము గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి,ఏపీసీ చైర్ పర్సన్ పులగం సులోచన,ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్,మాజీ ఎస్ఎంసీ చైర్ పర్సన్ కర్రె రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి,ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య, నకిరేకంటి అశ్విని పాల్గొని విజయవంతం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ ,ఏపీసీ చైర్ పర్సన్ ధన్యవాదములు తెలిపారు.

## ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఎన్సీడీ(బీపీడషుగర్)స్క్రీనింగ్ ఉచిత క్యాంపు



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- ఫేజ్ 2 లో భాగంగా తేదీ: 06-04-2026 సోమవారం రోజున గ్రామ పంచాయతీ ఆత్మకూరు(ఎం)ఆధ్వర్యంలో ఎన్సీడీ(బీపీ డ షుగర్)స్క్రీనింగ్ క్యాంప్ అనుభవజ్ఞులైన ప్రభుత్వ డాక్టర్లచే నిర్వహించడం జరుగుతుంది.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బీపీ మరియు షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి.అందువల్ల గ్రామ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ కోరుతున్నారు.స్థలం: గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమయం: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కార్యక్రమం: ఎన్సీడీ(బీపీ డ షుగర్)స్క్రీనింగ్ క్యాంప్ లో గ్రామ ప్రజలందరూ తప్పక హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరుకుంటున్నామనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మరియు పాలకమండలి సభ్యులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## క్రీడలు క్రమశిక్షణను, ఐక్యతను, పోటీ తత్వాన్నిపెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి

### నేటి తరం యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలి

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ గౌరీ గవర సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గవరస్ ప్రీమియర్ లీగ్ (జీపీఎల్ ) క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు వేడుకలు లొయోల కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విచ్చేసి విజేత జట్లకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి కూడా పెరుగుతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని అలవర్చుతూ యువతను ఆరోగ్యకరమైన, సానుకూల మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర బడ్జెట్ లో క్రీడలను ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని, యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బుద్ధ రమణ బాబు, శశిధర్, రామ్ కుమార్, ఆదివిష్ణు, ఆర్గనైజర్లు రాజేష్, సత్యనారాయణ, బాలాజీ, క్రీడ బృందాలు రెడ్ ఛార్జర్స్, గోల్డెన్ నైట్స్, బ్లూ వారియర్స్, టైటాన్స్ ప్లేయర్స్, క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## జిల్లా కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి జోహార్లు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ.ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి కార్యక్రమానికి రాకపోవడం మహనీయులను దళితులను అగౌరపరుస్తున్నారని మేం భావిస్తున్నాం.ఇప్పటికైనా మిగతా మహనీయుల జయంతి కార్యక్రమాలకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక దళితుడు అనే కారణంతో ప్రధానమంత్రి కాకుండా కుట్ర జరిగిందని తన చిన్న తనం నుండే కులవ్యవస్తను ఎదుర్కొని దేశ స్వాతంత్ర్య సమరయోధుడీగా పాల్గొని అతి చిన్న వయసులోనే జైలుకి వెళ్లిన చరిత్రని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశాన్ని పరిపాలించుకోవడానికి భారత రాజ్యాంగం ఉండాలని అందులో కీలక పాత్ర పోషించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని యధావిధిగా అమలు చేయాలని రిజర్వేషన్లు కూడా ఉండాలని రాజ్యాంగ నిర్ణయ సభలో మాట్లాడి ఒప్పించిన ఘనతవారిది మరియు 1950 జనవరి 26 రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత సుదీర్ఘంగా అతి చిన్న వయసులో 30 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేసి దేశానికి సేవ చేసి పునాదులు వేసిన మొట్టమొదటి రాజకీయ సమర్థ పాలకుడిగా చెప్పవచ్చును. వారు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మరియు రాజ్యాంగ నిర్ణయ సభలో రిజర్వేషన్లు ఆమోదింప చేసి తాను బతికున్నంత కాలం రిజర్వేషన్ కాపాడిన వ్యక్తి అదేవిధంగా ఈ దేశానికి పునాదులు వేసిన వ్యక్తి ఇలాంటి వ్యక్తికి భారతదేశంలో అత్యున్నత పునస్కారం అయినటువంటి భారతరత్న అవార్డు ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటు అని దళితడు అనే ఉద్దేశంతోనే ఇప్పటివరకు ఇవ్వలేదని ఇకనైనా భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిధంగా ఈ దేశంలో రీసెంట్ గా ఇచ్చినటువంటి సుప్రీంకోర్టు తీర్పు క్రైస్తవ మతం మారితే ఎస్సీ ఓదా రిజర్వేషన్ రద్దు చేస్తుందని చెప్పిన సుప్రీంకోర్టు మేం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఎస్సీ హోదా కాదు భారతదేశంలో కుల వ్యవస్థ రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.



## మునగనూరులో అక్రమ కబ్జా తొలగింపు

**తుర్కయంజాల్, ఏప్రిల్ 5:** తుర్కయంజాల్ మునగనూరులో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు కాపాడారు. వెంకటేశ్వర కాలనీలోని సర్వే నెంబర్ 38లో భూమి కబ్జా అయిందని అసోసియేషన్ సభ్యులు, సీపీఎం నేతలు ఆందోళన చేశారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి కబ్జాకు గురైన భూమిలోని మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు డి.కిషన్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగనూరు సీపీఎం నాయకుడు శ్రీరామమూర్తి, కాలనీ అధ్యక్షుడు కె.రామిరెడ్డి, బాలు నాయక్, లింగారెడ్డి, నరేష్, ప్రదీప్‌రాజ్, పాండు నాయక్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు నిరుపేద రెడ్డి మెకానిక్ రాం రెడ్డి కుటుంబానికి అండగా నిలిచిన రెడ్డి సంఘం




**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** యాదాద్రి భువనగిరిజిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మెకానిక్ యాస రాం రెడ్డి గత కొన్ని ఏళ్లుగా పక్ష వాతంతో బాధపడుతూ గత శుక్రవారం మృతి చెందగా విషయాన్ని యాస గోవర్ధన్ రెడ్డి పలు రెడ్డి సంఘం వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయగా వచ్చిన 1,50,594 రూ.లను నగదు ఆర్థిక సహకారాన్ని బాధిత కుటుంబానికి అందచేసి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు కాగా బాధిత కుటుంబ సభ్యులు సాయం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా జేఏసీ నాయకులు ఎన్నెపల్లి లింగా రెడ్డి,యూత్ జేఏసీ అధ్యక్షులు ఏళ్ల సత్తి రెడ్డి, స్థానిక రెడ్డి సంఘం నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి,బొబ్బల పద్మా రెడ్డి,బంధు మిత్రులు యాస బుచ్చి రెడ్డి,లక్ష్మా రెడ్డి,ఇంద్రా రెడ్డి, పద్మా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### బండ్లగూడ జాగీరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్‌లు

**గండిపేట(క్రైం మిర్రర్):** నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోని వారి అడుగు జాడల్లో నడవాలని బండ్లగూడ జాగీరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్‌లు అన్నారు. బండ్లగూడలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని అన్నారు. బాబూజీగా ప్రసిద్ధుడని అన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్‌క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. 1937లో బీహార్ శాసన సభకు ఎన్నికయ్యాడన్నారు. ఆ తరువాత



గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు నవీన్, అంకం శ్రీనివాస్ నేత, భోగాల శ్రీనివాస్, తలారి రమేష్, అరుణ్‌కుమార్, మదర్, గోనె నరేందర్, నర్సింహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 6-4-2026


## కెసిఆర్ క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా
# ఖండించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 05:** గజ్వేల్ నియోజకవర్గంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు తీవ్రమైన దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేయడాన్ని ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలలో అభివృద్ధి, ఇచ్చిన హామీలు మరిచి కెసిఆర్ కుటుంబంపై మరియు పార్టీ ఆఫీసులపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం మంచి పద్ధతి కాదు. 14ఏండ్లు సుదీర్ఘ పోరాటం చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కాబట్టి ఇవాళ తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యిండు అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే ఈ రేవంత్ రెడ్డిని ఎవడు దేకపోతుండే. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ప్రతి ఒక్క ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కెసిఆర్ ఫోటో పెట్టి దండం పెట్టుకోవాల్సిందిగా హితవు పలికారు. పరిపాలన చేతకాక తెలంగాణ ప్రజలను, సమస్యలను,అభివృద్ధిని గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము లేక కేవలం కేసీఆర్ కుటుంబంపై మరియు బిఆర్ఎస్ పార్టీపై అక్కసుతో కాలయాపన చేయడం ఈ రేవంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనం. 1969లో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ హయాంలో ఎంతోమంది విద్యార్థులు నిర్దాక్షిణ్యంగా బలయ్యారు. అదే కేసీఆర్ 14 ఏళ్లు శాంతియుతంగా పోరాటం చేసి కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని నినదించి తెలంగాణను సాధించారు. తస్మాత్ జాగ్రత్త కాంగ్రెస్ గుండాల్లారా బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లపై దాడి చేయడం కార్యకర్తలను కేసులతో ఇబ్బంది పెట్టడం లాంటివి చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తి లేదు. ఇక రెండేళ్లు మాత్రమే మీ ఆటలు తర్వాత 30 సంవత్సరాల వరకు కాంగ్రెస్ అడ్రస్ గల్లంతవుతుందనే అక్కసుతో ఉన్న మీకు కెసిఆర్ క్యాంప్ ఆఫీసులో ఆయన ఫోటో ఉంటే వచ్చిన నొప్పి ఏంటి అని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,జిల్లా నాయకులు కోరే బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి,లోడి శ్రీనివాస్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్,నాతి రాజు గౌడ్,గట్టు శంకర్,వార్డు మెంబర్ విశాల్,కోరే బీరప్ప, మజ్జిగ రాంబాబు,బూడిద వెంకన్న,లోడి మధు,కదిరే దశరథ,కొమ్మరాజుల శ్రీను, పంజాల రాజు,మల్ల క్రాంతి,నాతి బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

## జగ్జీవన్ రామ్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బాలానగర్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పా రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు బి.సంజీవరావు, పులి శివ గౌడ్, బాల నరసింహ, ఆకుల నరేందర్, గజానంద్ శేఖర్, శివ, సత్యపాల్ రెడ్డి, ముప్పూరి బాలరాజు, మాదారి శీను, సదా గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, అర్షద్ సోను, ఆ మహనీయునికి పూలమాలల్లు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకునే "సమతా దివస్" సందర్భంగా, సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగా సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం కోసం దళిత నేత బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆయన, నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు ఎదిగిన మహనీయుడని అన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించార అని పేర్కొన్నారు.

# వరంగల్ డిహెచ్పీఎస్ మహాసభలను జయప్రదం చేయాలి: రామడుగు లక్ష్మణ్

## డిహెచ్ పీఎస్ మహాసభల పోస్టర్ల విడుదల... ప్రభుత్వాలపై విమర్శలు




**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 5: (క్రైమ్ మిర్రర్) :** వరంగల్ నగరంలో ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పీఎస్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. దళితబంధుకు బదులు 'అంబేద్కర్ అభయహస్తం' పేరుతో ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి అమలు చేయలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా దళితుల పరిస్థితుల్లో మార్పు రాలేదని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తూ దళితులు,మైనారిటీలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. తక్షణమే కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని, రిజర్వేషన్లను పటిష్ఠంగా అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులు, మైనారిటీలపై దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వరంగల్ మహాసభల్లో దళితుల అభివృద్ధి, వారిపై జరుగుతున్న దాడులు, సామాజిక అసమానతలపై సమగ్ర చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, జిల్లా అధ్యక్షుడు మామిడి గోపి, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత, సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు కౌడగాని సాంబయ్య, మద్దెల శంకర్, మీనుగ ముని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 119 వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆది వారం బాబు జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించడం జరిగింది. దేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజా సంఘాలు దళిత సంఘాలు పలువురు నాయకులు మాట్లాడుతూ భారత దేశ రాజకీయాలలో ఒక విశిష్ట స్థానం సంపాదించి, పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, న్యాయం సామాజిక సమగ్రత కోసం నిరంతరం పోరాడారు. ఆయన ఆలోచనలు, సేవలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని మనం సంకల్పిద్దాం. ఆయన 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా కొనసాగాడని చరిత్ర తప్పదం జరిగిందని కొంతమంది కుట్ర ఫన్నీ అన్ని అర్హతలు ఉన్న దళితున్ని ప్రధానమంత్రిగా చేయడంలో నాటి రాజకీయ నాయకులు చేసిన మోసమని అన్నారు. ఆనాటి అసమానత కుల వ్యవస్థని వ్యతిరేకించిన మహానుభావుడని కొనియాడారు ఈ సందర్భంగా ప్రజలు అందరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ బుషిపాక నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, త్రివేణి సంగమం చైర్మన్ ఈదే శేఖర్, మాల మహానాడు మండల అధ్యక్షుడు గొల్ల బోయిన వెంకటయ్య, అడ్వకేట్స్ కోరె కిషన్, కోరె శ్రీనివాస్, ఉపాధ్యాయులు గాదెపాక వేలాద్రి, తిరుమణి శ్రీనివాస్, ఉద్యోగస్తులు కోరె యాదగిరి, కోరే అశోక్, గాదెపాక శ్రీరాములు, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, ప్రజా సంఘాల నాయకులు గిరి స్వామి, సుదర్శన చారి, రాజు, సురేందర్, రాంబాబు, గాదెపాక సంజీవ, కొండల్, గాదెపాక ప్రవీణ్, పెరుమాండ్ల వెంకటయ్య, ఏదుళ్ళ యాదగిరి, నరేష్, ప్రశాంత్, గద్దం అంజి, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫతేనగర్లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాలానగర్, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో విశేషంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలకు భోజనం వడ్డించారు. ఈకార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు కె.వై. దామోదర్ దాస్, ప్రధాన కార్యదర్శి కె. నందు, వైస్ ప్రెసిడెంట్ బాడోలా నగేష్, చీటకోరు కృష్ణ, రాము, బాబు, సంతోష్, చీటకోరు నరేందర్, కండెకర్ తదితరులు సమన్వయం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కార్పొరేటర్ అభ్యర్థి కంచి మహేందర్ యాదవ్, గోల్కొండ సతీష్ పాల్గొని బాబూజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాధురి రాము, కుక్కల క్రాంతి కుమార్, వినయ్ ముదిరాజ్, కంచి రాజు, మాధురి సతీష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని బాబూజీకి ఘన నివాళులు అర్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

# తోటి లారీ డ్రైవర్ కు ఆర్థిక సహాయం

## జై దుర్గా మాత లారీ డ్రైవర్ అసోసియేషన్ 62,000 అందజేత



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గవ్వల వెంకటేశ్ తండ్రి మారయ్య ఇటీవల గుండెపోటుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న జై దుర్గ మాత లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆయనను పరామర్శించి 62,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేసీ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క లారీ డ్రైవర్ తన ప్రాణాలను కాపాడుకుంటూ డ్రైవర్ వృత్తిని కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు ఇలాంటివి జరిగినప్పుడు మా యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై దుర్గ మాత లారీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండ వినయ్ గౌడ్, కోశాధికారి రేవనపల్లి ఆంజనేయులు, సదురుపల్లి వెంకటేష్ గౌడ్,గోల్లూరి శ్రీశైలం, అంతటి స్వామి, అంతటి కృష్ణ,పెద్దగోని నరేష్,చేరుకుపల్లి శ్రీశైలం,వలిగొండ లింగస్వామి, పొట్ట లింగస్వామి, గవ్వల శ్రీను,కట్ట మహేందర్, కొంశెట్టి ప్రవీణ్,నవీన్,గంటిల రాజు,గవ్వల మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు

# రామకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానం చేసిన యూత్ కమిటీ సభ్యులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (క్రైమ్ మిర్రర్) :** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు భార్గవ్ కార్యదర్శి, నందు ట్రెజరర్, అశ్విత్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యూత్ కమిటీ సభ్యులు ఆయనకి ఘనంగా సన్మానం చేసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గణేష్ తాండవ కృష్ణ, శ్రీధర్, సుధాకర్, సంజీవరెడ్డి, ప్రసాద్, జి నర్సింగరావు, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, ఈ రాజేందర్, కాశీనాథ్, యాదవ్, సి కె రెడ్డి, అరవింద్ రావు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువలతో సన్మానం చేసి కేకులు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నర్సింగరావు, ప్రసాద్, శ్రీధర్ రావు, గణేష్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు ఘనంగా చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 సోమవారం 6-4-2026

# స్థాపన దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు బూత్‌స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి బీజేపీ కార్యకర్త తమ తమ ఇళ్లపై పార్టీ జెండాను ఎగువేయాలని నిర్ణయించిందని దీనిని పాటించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, దేశభక్తి భావనలను ప్రజల్లో పెంపొంఇంచడం, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లోని ఎస్సీ బస్తీ బూత్ నెంబర్ 159లో ప్రెసిడెంట్ వెంకటేస్, ఇందిరమ్మ కాలనీలో బూత్ నెంబర్ 108లో ప్రెసిడెంట్ సంజయ్, హైదర్షాకోట్ 123 డివిజన్ బూత్ నెంబర్ 130లో బీజేఎంపీ కార్యదర్శి భగవంత్‌రెడ్డి, బండ్లగూడ 121 డివిజన్ బూత్ నెంబర్ 120లోసీనియర్ నాయకులు కిషోర్ ఇళ్లపై కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ జనరల్ సెక్రటరీ నీరుడు పవన్‌సాయి, బండ్లగూడ జాగీరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, నరేష్‌యాదవ్, సీనియర్ నాయకులు మహాలింగం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్, ప్రవీణ్‌గౌడ్, సాయియాదవ్, హర్షవర్ధన్‌రెడ్డి, నాగరాజురెడ్డి, ఈగ లక్ష్మణ్, నీరుడు కిరణ్, సాయిరెడ్డి, ఎలుగని ఉదయ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## భద్రాచలం పద్మశాలి అన్న సత్రం అధ్యక్షునిగా గోష్క యాదగిరి ఎన్నిక: పద్మశాలి సంఘం నాయకుల అభినందనలు

**గండిపేట : ( క్రైమ్ మిర్రర్ ):** అఖిలభారత పద్మశాలి అన్న సత్రం (భద్రాచలం) అధ్యక్షులుగా గోష్క యాదగిరి వరుసగా రెండోసారి ఎన్నిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనా రాయణ, కార్యదర్శి కాశిగారి యాదగిరి ఆధ్వర్యంలో పలువురు నాయకులు గోష్క యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భద్రాచలం వచ్చే భక్తులకు అన్న సత్రం ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీ యమని, రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికవ్వడం ఆయన పనితీరుకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. రానున్న కాలంలో సత్రం అభివృద్ధికి ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు దొంత రాజు, బిర్రు రాధాకృష్ణ, శిరసాల నారాయణ మరియు రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్‌లో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బుద్వేల్ పరిధిలో ఈస్టర్ పండుగ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్వేల్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ యేసుక్రీస్తు పునరుత్థానం మానవాళికి నిరీక్షణను, కొత్త జీవాన్ని ఇస్తుందని, ఆయన చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, చర్చి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం: పెండ్యాల సాయిమాలిక్



గండిపేట(క్రైం మిర్రర్): డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరనీయమని శ్రీనివాస సేవా సమితి చైర్మన్, సామాజిక కార్యకర్త పెండ్యాల సాయిమాలిక్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకోని బుద్వేల్‌లో, ఆరాంఘర్‌లోని బీజేఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోని కొనియాడారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించిన కొణమొల్ల శ్రీనివాస్



**గండిపేట(క్రైం మిర్రర్):** అఖండ భారతావనికి విశేష సేపవలందించిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొణమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొలన్ ప్రదీప్‌రెడ్డి, జయసింహ, బైరమోని మల్లేష్, చిన్నగండు రాజేందర్, మంచర్ల శ్రీనివాస్, పరంధాములు, రాచమల్ల రమేష్, రమేష్ రాథోడ్, హనుమంతు, బాత్కు మహేష్, యాదయ్య, చరణ్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ని ఆదరించండి

## సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు





**గండిపేట(క్రైం మిర్రర్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అని రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని హైదర్గూడా, ఉప్పరపల్లి లో ఇంటింటికి సిపిఐ లో భాగంగా మాస్ క్యాంపెనింగ్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి కార్యదర్శి పాలమాకుల జంగయ్య, జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగరావు హాజరై ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ పాల్గొనడం జరిగింది. రాజేంద్రనగర్ మండల కేంద్రంలో హైదర్గూడా ఉప్పరపల్లి ప్రాంతంలో వ్యాపార సంస్థలు స్థానిక ప్రజలను కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్రను చాటి చెబుతూ విరాళాల సేకరణ చేపట్టినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగమి శక్తులు కోరుకుంటున్నాయని ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారన్నారు. శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు, కార్మికులు, ఉద్యోగస్తులు, రైతులు అన్ని రంగాల ప్రజలు తమ వంతుగా విరాళాలు అందించి పోరాటాల పార్టీకి చేయూతన ఇవ్వవలసిందిగా వారు విజ్ఞప్తి చేసిరు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మునీశ్వరి, మండల ఉపాధ్యక్షులు కుకునూరు వాణి, మండల కౌన్సిల్ సభ్యులు ఎండి సాబీర్, పాండు, మౌని,క జ్యోతి, ఊర్మిళ, శాలిని, అనిత, సునీత, మధు, సిహెచ్ నర్సిరెడ్డి, లింగారెడ్డి, గంగారం, దర్శనాల శ్రీనివాస్, రామచందర్, నాగార్జున, కార్యాలయం కార్యదర్శి జి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, సీనియర్ కామ్రేడ్స్ శాంతమ్మ , అఖిల భారత యువజన సమైక్య మండల నాయకుడు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ బుద్వేల్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కె.సదానందం, కె.క్రాంతి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): భారత మాజీ ఉప ప్రధాని, బాబూజీగా సుపరిచితులైన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆరాంఘర్ చౌరస్తా, బుద్వేల్ చౌరస్తా వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం బాబు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హరిత విప్లవంలో ఆయన పోషించిన పాత్ర దేశ ఆహార భద్రతకు పునాది వేసిందని పేర్కొన్నారు. బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.